క్లుప్తంగా

దళితులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

భువనగిరిటౌన్: కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు. శనివారం భువనగిరిలోని కేవీపీఎస్ జిల్లా కార్యాలయంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు దుబ్బ లింగం అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో జిల్లా మాజీ కార్యదర్శి సిరుపంగి స్వామి, కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు గ్యార అశోక్, అబ్దుల్లాపురం వెంకటేష్, వడ్డేపల్లి యాదగిరి, జిల్లా సహాయ కార్యదర్శి పాపగళ్ళ లింగస్వామి, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలపై నిరంతర పోరాటం

రామన్నపేట: విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (1104) నిరంతరం పోరాటం చేస్తుందని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యాదగిరి, అమర్‌నాథ్ అన్నారు. శనివారం రామన్నపేట మండల కేంద్రంలో నిర్వహించిన సబ్ డివిజన్ యూనియన్ సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడారు. ఆర్టిజన్ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్ లీడర్‌గా నల్ల రాములు, వలిగొండ సెక్షన్ లీడర్‌గా గాజుల మహేష్, రామన్నపేట సెక్షన్ లీడర్‌గా ఎండీ. చాంద్‌పాషాను ఎన్నుకున్నారు. సమావేశంలో చౌటుప్పల్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆలె రమేష్, సోమేశ్వర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌రూల్స్ పాటిస్తే ప్రమాదాల నివారణ

రామన్నపేట: ట్రాఫిక్‌రూల్స్ పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చని జిల్లా మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఆనంద్‌శ్యాం ప్రసాద్, రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా శనివారం రామన్నపేట మండల కేంద్రంలో రవాణా, పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులచే అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ మల్లయ్య, విద్యాధికారి గవ్వా జ్యోతి, డిప్యూటీ ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, కరస్పాండెంట్ పీజీపీ చిట్టిబాబు, ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ పీఎస్ జనార్దన్, హీన, విజయలక్ష్మి, ఎస్డీ ఖదీర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పాన్ బ్రోకర్లపై చర్యలు తీసుకోవాలని వినతి


అడ్మినిస్ట్రేషన్ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

యాదగిరిగుట్ట: ప్రజలను మోసం చేస్తున్న పాన్ బ్రోకర్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం సీపీఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో అడ్మినిస్ట్రేషన్ అధికారి జగన్‌మోహన్‌కు వినతిపత్రం అందజేశారు. యాదగిరిగుట్ట పట్టణంలో సుమారు రూ.10కోట్లతో పరారైన జ్యూవెలరీ దుకాణం నిర్వాహకుడిని తీసుకువచ్చి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, సీపీఐ మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్, పట్టణ కార్యదర్శి గోపగాని రాజు, మండల కార్యవర్గ సభ్యుడు పేరబోయిన బంగారి తదితరులున్నారు.

ప్రతి ఒక్కరూ బీమా కలిగి ఉండాలి

మోటకొండూర్: పేద, మధ్యతరగతి ప్రజలు తప్పనిసరిగా ప్రమాదబీమా, మెడికల్ బీమాలు కలిగి ఉండాలని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ సెగ్గెమ్ సైదులు అన్నారు. శనివారం మోటకొండూర్ మండల కేంద్రంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా వారు కార్మికులకు ఉచితంగా చేయించిన పాలసీ పత్రాలను ఆయన అందజేశారు. అనంతరం సంఘం నాయకులు సూపరింటెండెంట్ సైదులు, అసోసియేషన్ ప్రతినిధి నాది గణేష్‌లను సన్మానించారు. కార్యక్రమంలో కేజీకేస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొలగాని జయరాములు, గౌడ సంఘం అధ్యక్షుడు గాజుల బాలరాజుగౌడ్, ఉపాధ్యక్షులు లోడె ఉప్పలయ్య, తండ పాండురంగయ్య, గాదెగాని నర్సింహులు, మల్లేష్, లోడె యాదగిరి, మల్లేష్, జహంగీర్ పాల్గొన్నారు.

ఉషారాణికి సన్మానం

మోత్కూరు: హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో శనివారం అఖిల భారతీయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేనేత కవి సమ్మేళనం నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన మోత్కూరుకు చెందిన పద్మశాలి సంఘం మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి రేగోటి ఉషారాణి.. తుమ్మ సత్యనారాయణ, సామాజికవేత్త అమృతం కుమార్ జింగ్, మధుసూదన్, సరోజినిదేవి, భారతి, సంజయ్, వడ్డేపల్లి విజయలక్ష్మి సమక్షంలో ప్రశంసా పత్రం అందుకున్నారు.

కాల్వల్లో కంపచెట్లు


కంపచెట్లతో మూసుకుపోయిన వరద కాల్వ


మసీద్ వద్ద ఉన్న వరద కాల్వలో నిండిపోయిన చెత్తా చెదారం

- చెత్తాచెదారం చేరడంతో సాఫీగా వెళ్లని నీరు
- పట్టించుకోని పంచాయతీ అధికారులు

రాజాపేట: రాజాపేట మండల కేంద్రంలో సాగునీరు అందించే వరద కాల్వలు కంపచెట్లు, చెత్తాచెదారంతో నిండుకుపోయాయి. ఏళ్ల తరబడి కంపచెట్లు ఏపుగా పెరిగి వరద ప్రవాహాన్ని అడ్డుకుంటున్నాయి. దీంతో వర్షానికి వచ్చే నీరు సాఫీగా వెళ్లకుండా సమీప కాలనీల్లో చేరడంతో ఇళ్లు ముంపునకు గురవుతున్నాయి.

ప్లాస్టిక్ వ్యర్థాలు వేస్తుండడంతో..

రాజాపేట గ్రామం చుట్టూనే కాకుండా గ్రామంలోపల కూడా వరద కాల్వలు ఏర్పాటు చేశారు. పైనున్న గోపాల్‌చెర్వు తూముల ద్వారా, పైనుంచి వచ్చే వరదనీరు ఈ కాల్వల ద్వారా వెళ్లేందుకు ఏర్పాటు చేశారు. గతంలో నీరు సాఫీగా వెళ్లినప్పటికీ ప్రస్తుతం కంపచెట్లు, చెత్తాచెదారంతో నిండిపోయాయి. అంతేకాకుండా వ్యాపారస్తులు, తోపుడు బండ్ల వారు, గప్‌చుప్ బండ్లు, కొబ్బరి బొండాల విక్రయం సాగించేవారు చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను తీసుకొచ్చి ఈ కాల్వల్లో వేస్తున్నారు. దీంతో ఇవి వరద ప్రవాహానికి అడ్డుపడుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వరద కాల్వల్లో కంపచెట్లను తొలగించడమే కాకుండా, చెత్తా చెదారాలను వేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

చెత్తాచెదారంతో నిండిపోయాయి



వరద కాల్వలు చెత్తాచెదారంతో నిండిపోయాయి. వరద నీరు సాఫీగా వెళ్లడం లేదు. వర్షాలు వచ్చినప్పుడు ఇళ్లు ముంపునకు గురవుతున్నాయి. కాల్వల్లో కంపచెట్లను తొలగించి చెత్తాచెదారం వేయకుండా చర్యలు తీసుకోవాలి.

– చిన్నం నగేష్, రాజాపేట

కంపచెట్లను తొలగిస్తాం



మండల కేంద్రంలోని వరద కాల్వల్లో మూసుకుపోయిన కంపచెట్లను తొలగిస్తాం. ఎవరైనా చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు వేస్తే చర్యలు తీసుకుంటాం. వ్యాపారస్తులు, నిత్యం వచ్చివెళ్లే వ్యాపారస్తులు, తోపుడుబండ్ల వ్యాపారులకు కాల్వల్లో చెత్త వేయకుండా అవగాహన కల్పిస్తాం.

– వెంకటేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, రాజాపేట

చేసిన అభివృద్ధే ప్రజల హృదయాల్లో నిలుపుతుంది


ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న మున్సిపల్ పాలకవర్గం

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్: చేసిన అభివృద్ధే మనల్ని ప్రజల హృదయాల్లో నిలుపుతుందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. రాజకీయ పార్టీలు వేరైనా అభివృద్ధి విషయంలో కౌన్సిలర్లు కలిసికట్టుగా ముందుకుసాగారని తెలిపారు. పదవీకాలం పూర్తయిన మున్సిపల్ పాలకవర్గ సభ్యులకు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో శనివారం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుతో కలిసి పాలకవర్గ సభ్యులను సత్కరించారు. కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ గ్యాన్ ప్రతిష్ఠాన్ ట్రస్ట్ రాష్ట్ర చైర్మన్ గున్నా రాజేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాంధారి ప్రభాకర్, కేవీబీ.కృష్ణారావు, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మండల అధ్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్య, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఉజ్జిని మంజుల, కోశాధికారి శ్రీలత, మున్సిపల్ వైస్‌చైర్మన్ శ్రీశైలం, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అభివృద్ధిలో పాలకవర్గ సభ్యుల కృషి భేష్

- మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

ఆలేరురూరల్: ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధిలో పాలకవర్గ సభ్యులు ఐదేళ్లుగా నిరంతర కృషి చేశారని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆలేరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ వస్పరి శంకరయ్య అధ్యక్షతన వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్, కౌన్సిలర్లను సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మాధవి, కౌన్సిలర్లు చింతలపణి సునీత, కందుల శ్రీకాంత్, బేతి రాములు, సంగు భూపతి, జూకంటి శ్రీకాంత్, రాయపురం నర్సింహులు, మొర్తాల సునీత, సమంత, నాయకులు పుట్ట మల్లేషం, శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల కోసమే గ్రామసభలు

ఆలేరురూరల్: కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల కోసమే గ్రామసభలు నిర్వహించారని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత ఆరోపించారు. శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని గెస్ట్‌హౌజ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇతరులను మాట్లాడనీయకుండా గ్రామ సభలను నిర్వహించారని ఆరోపించారు. గ్రామసభకు సీఎం కాని, మంత్రులు కాని ఎవరూ హాజరుకాలేదని, ఎవరైనా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గ్రామసభలకు వెళ్తే తరిమేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేషం, మొరిగాడి వెంకటేష్, కుండె సంపత్, బేతిరాములు, రవి, రాములు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

సంక్షిప్త సమాచారం

ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

భువనగిరి: విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం భువనగిరి మండలంలోని నందనం గ్రామం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు భ్రమరాంబ సహకారంతో రూ. 10వేల విలువ చేసే షూ, టీఎస్‌ఆర్‌ఎస్ చౌటుప్పల్ 2001–2002 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు రూ. 5వేల విలువ చేసే టై, బెల్టులను అందజేశారు. అదేవిధంగా విద్యార్థులకు ఐడీ కార్డ్స్ ఇచ్చిన నిమ్మల రమేష్‌ను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పంతంగి రవీందర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు షూస్ పంపిణీ

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మాసాయిపేట గ్రామ జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గుణగంటి బ్రదర్స్, గుణగంటి బాబురావు, సైదులు ఆధ్వర్యంలో శనివారం షూస్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాకిటి కృష్ణయ్య, బండ భాస్కర్, సొప్పరి మధు, బండ బాలసిద్దులు, బోలేపాషా, మైలారం స్వామి, ప్రవీణ్, కరుణాకర్ పాల్గొన్నారు.

టై, బెల్టుల అందజేత

భువనగిరిటౌన్: భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని తాతా నగర్ ప్రాథమిక పాఠశాలలో గుర్రాల లక్ష్మమ్మ లక్ష్మయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టై, బెల్టులు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ గుర్రాల శ్రీనివాస్, కరణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుండాల: మండలంలోని బండకొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు గ్రామానికి చెందిన యువకుడు గద్వాల ఉపేందర్ శనివారం టై, బెల్టులు అందజేశారు. కార్యక్రమంలో గోపాల్‌దాస్ రాములు, చీకటి ఉపేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సయ్య పాల్గొన్నారు.

కార్పెట్ల బహూకరణ

మోత్కూరు: మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు, జిల్లా కార్యవర్గ సభ్యుడు కోక భిక్షం మోత్కూరు జెడ్పీ ఉన్నత పాఠశాలకు రూ.10 వేల విలువ గల కార్పెట్లు శనివారం బహూకరించారు.

సాగునీరు అందించాలి

రాజాపేట: రాజాపేట మండలానికి సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ శనివారం మండల కేంద్రంలో జేఏసీ మండల కన్వీనర్ ఎర్రగోకుల జశ్వంత్ ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, బీరయ్య, రైతులు పాల్గొన్నారు.

మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

భువనగిరి: పట్టణంలోని సింగన్నగూడెం వద్ద బైపాస్ రోడ్డులో అండర్ పాస్ మంజూరు చేసినందుకు గాను ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు నితిన్ గట్కరీ, కిషన్‌రెడ్డి చిత్ర పటాలకు శనివారం బీజేపీ పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, నాయకులు పాల్గొన్నారు.

బాలుడిని పనిలో పెట్టుకున్న ఇద్దరిపై కేసు

మోత్కూరు: మండలంలోని అనాజిపురం గ్రామంలో శ్రీ మహాలక్ష్మి ట్రాక్టర్ స్పిన్ మిల్లులో బాలుడిని పనిలో పెట్టుకున్నందుకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం అలిఘర్ జిల్లా మదార్‌కేర్ గ్రామానికి చెందిన సంజయ్‌కుమార్‌సింగ్, మిల్లు యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ నాగరాజు శనివారం తెలిపారు. బాల కార్మికుడిని పిల్లల సంరక్షణ కేంద్రానికి తరలించినట్లు తెలిపారు.

విజయ్‌కుమార్ గౌడ్‌కు డాక్టరేట్

మోటకొండూర్: మండలంలోని నాంచారిపేట గ్రామానికి చెందిన శిగ విజయ్‌కుమార్ గౌడ్ శనివారం డాక్టరేట్ అందుకున్నారు. సుప్రజా హాస్పిటల్ హైదరాబాద్ ఎండీగా తాడిచెట్టు పై నుండి పడిన వారికి ఉచితంగా వైద్యం అందించడంతోపాటు, పేదలకు అందిస్తున్న సేవలకుగాను ఆయనకు బెంగుళూర్‌లో డాక్టరేట్ ప్రదానం చేశారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

భువనగిరి: బీబీనగర్ పట్టణంలోని ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షుడు మల్లగారి శ్రీనివాస్, బీజేపీ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అశోక్ శనివారం స్థానిక బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, రాచమల్ల శ్రీనివాస్, బొక్క జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

అంబేడ్కర్ చిత్రపటం లేకుండా జెండా ఎగురవేస్తే చర్యలు తీసుకోవాలి

మోత్కూరు: గణతంత్ర దినోత్సవం రోజున అంబేడ్కర్ చిత్రపటం లేకుండా జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యుడు దాసరి తిరుమలేష్ అన్నారు. శనివారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు.

యూజీసీ ప్రతిపాదన వెనక్కి తీసుకోవాలి

భువనగిరిటౌన్: కేంద్ర ప్రభుత్వం యూజీసీ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు చింతల శివ అధ్యక్షతన నిర్వహించారు. పోచంపల్లి పట్టణంలో ఈనెల జనవరి 31, ఫిబ్రవరి 1 తేదీల్లో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కుక్కుట్ల శివాని, జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, జిల్లా సహాయ కార్యదర్శి రాహుల్ పాల్గొన్నారు.

రక్తదానం చేయడంలో యువత ముందుండాలి


రక్తదానం చేస్తున్న విద్యార్థులు

భువనగిరి: రక్తదానం చేయడంలో యువత ముందుండాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్, వైస్ చైర్మన్ లక్ష్మీనర్సింహారెడ్డి, దిడ్డి బాలాజీ అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం భువనగిరిలోని జాగృతి డిగ్రీ కళాశాలలో రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సొసైటీ జిల్లా కమిటీ డైరెక్టర్లు అంజయ్య, హమీద్ పాషా, భాస్కర్‌రెడ్డి, మల్లేశం, చంద్రశేఖర్, రవివర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ మణిపాల్ పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు


అవార్డు అందుకుంటున్న శేఖర్

రాజాపేట : విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను రాజాపేట తహసీల్దార్ కార్యాలయం కంప్యూటర్ ఆపరేటర్ సూదగానికి శేఖర్‌కు గుర్తింపు దక్కింది. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శనివారం కలెక్టర్ హనుమంతరావు చేతులమీదుగా ఉత్తమ కంప్యూటర్ ఆపరేటర్ అవార్డు అందుకున్నారు.

‘గుట్ట’ అభివృద్ధికి సహకరించాలి

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య


మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మున్సిపాలిటీ అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కోరారు. శుక్రవారం యాదగిరిగుట్ట మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. 3వ వార్డులో గుంతలుగా మారిన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలన్నారు. గుట్ట మున్సిపాలిటీలోని మూడు చెరువులను నింపడంతో నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యుల పదవీ కాలం ముగుస్తున్నందున వారిని సన్మానించారు. సమావేశంలో చైర్‌పర్సన్ ఎరుకల సుధా హేమేందర్‌గౌడ్, వైస్ చైర్మన్ మేడబోయిన కాటంరాజు, కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేస్తాం

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలోని జై భవాని జ్యూవెలరీ దుకాణం యజమాని జిత్తు వద్ద నగదు, బంగారం తాకట్టు పెట్టి మోసపోయిన బాధితులకు న్యాయం చేస్తామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. యాదగిరిగుట్టలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిత్తును పట్టుకునేందుకు డీసీపీ, ఏసీపీ, సీఐలతో మాట్లాడినట్లు చెప్పారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాలరాజుగౌడ్, కౌన్సిలర్ మల్లేష్ యాదవ్, నాయకులు గుండ్లపల్లి భరత్‌గౌడ్, ఎరుకల హేమేందర్‌గౌడ్ తదితరులున్నారు.

శ్మశాన వాటిక నిర్మాణానికి శంకుస్థాపన

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలోని పాత గుట్టలో గల 9వ వార్డులో శ్మశాన వాటిక నిర్మాణ పనులకు శనివారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేశారు. అనంతరం పట్టణంలోని లింగాయత్ (బలిజ) సంఘం నాయకుల సమావేశంలో పాల్గొన్నారు. లింగాయత్ సంఘం నాయకులు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని విప్ ఐలయ్యకు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో చైర్‌పర్సన్ ఎరుకల సుధా హేమేందర్‌గౌడ్, వైస్ చైర్మన్ మేడబోయిన కాటంరాజు, కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

యాదగిరిగుట్ట రూరల్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం క్రీడాదుస్తులు పంపిణీ చేశారు.

ప్రజలకు సేవ చేయడం గొప్ప అవకాశం

- ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి


భువనగిరి మున్సిపాలిటీ పాలకవర్గ సభ్యులు

భువనగిరిటౌన్: ప్రజలకు సేవ చేయడం గొప్ప అవకాశమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం భువనగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో చివరి కౌన్సిల్ సమావేశాన్ని చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి వార్డుకు రూ.10 లక్షల చొప్పున రూ.3.50 కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. భువనగిరి పట్టణ అభివృద్ధే ధ్యేయంగా పనిచేసి, పట్టణానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చిన భువనగిరి మున్సిపల్ పాలకవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కౌన్సిలర్లను సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డి, వైస్ చైర్మన్ మాయ దశరథ, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్‌ఎస్‌లు కలిసిపోయాయి

భువనగిరిటౌన్: మొన్నటి వరకు ఢిల్లీ కలిసి ఉన్న బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు ఇప్పుడు గల్లీలోనూ కలిసిపోయాయని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం భువనగిరిలో మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ, బీఆర్‌ఎస్ రెండు పార్టీలు తోడు దొంగలని ఆరోపించారు. ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చాలని రైతులను ఉసిగొల్పుతున్నారని విమర్శించారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్‌చిస్తీ, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఆలయ అభివృద్ధికి పాటు పడాలి

బీబీనగర్: ఆలయ అభివృద్ధికి పాటు పడాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. బీబీనగర్ మండలంలోని మహదేవ్‌పురం గ్రామంలో గల శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం నిర్వహించిన కమిటీ ప్రమాణస్వీకారోత్సంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆలయ చైర్మన్‌గా నియమితులైన శివారెడ్డి, ధర్మకర్తలు ప్రభాకర్, రవీందర్, జస్వంత్‌సింగ్, నగేష్, కొండల్, రవణమ్మ, కోఆప్షన్ సభ్యుడు శ్రీమన్నారాయణచే ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఈఓ వెంకటేష్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

జాదవ్ పురస్కారానికి ఎంపిక


సురేందర్ రెడ్డి

భువనగిరి టౌన్: తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన భువనగిరి మండలం, నందనం గ్రామానికి చెందిన రావి సురేందర్ రెడ్డి కేశవరావు జాదవ్ పురస్కారానికి ఎంపికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగే జాదవ్ జయంతి సభలో ఆయన అవార్డు అందుకోనున్నారు.

సీసీ రోడ్డు నిర్మాణం పరిశీలన

మోత్కూరు: మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో రూ.5 కోట్ల వ్యయంతో చేపట్టిన ప్రధాన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం పబ్లిక్ హెల్త్ ఈఈ సత్యనారాయణ పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, నాయకులు జి.లక్ష్మినర్సింహ్మారెడ్డి ఉన్నారు.

మోత్కూరు విద్యార్థినుల ప్రతిభ


సిల్వర్ మెడల్స్ అందుకున్న విద్యార్థినులు

మోత్కూరు: రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా ఫుట్‌బాల్ పోటీల్లో మోత్కూరు సేక్రెడ్ హార్ట్ స్కూల్‌కు చెందిన విద్యార్థినులు వర్షిణి, నిఖిత సిల్వర్ మెడల్స్ సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ తానయ్య, పీఈటీ యాదయ్య శనివారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రూ.1000 నగదు బహుమతి అందజేసి అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ ఝాన్సీ, పీఈటీ ఎం.చాంద్‌పాషా ఉన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటే వజ్రాయుధం


చౌటుప్పల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న గురుకుల పాఠశాల విద్యార్థినులు


రామన్నపేటలో ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్ లాల్ బహదూర్‌శాస్త్రి

రామన్నపేట: ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటే వజ్రాయుధమని రామన్నపేట తహసీల్దార్ లాల్‌బహదూర్‌శాస్త్రి అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ యాకుబ్‌నాయక్, సీనియర్ అసిస్టెంట్ గాలయ్య, ఆర్ఐలు శోభారాణి, రాజేశ్వర్ పాల్గొన్నారు.

ఓటరు అవగాహన ర్యాలీ

చౌటుప్పల్ : ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని చౌటుప్పల్‌లోని బాలికల గురుకుల పాఠశాల, కళాశాలకు చెందిన విద్యార్థినులు శనివారం పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. విధిగా ఓటును వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ సరోజమ్మ తెలిపారు.

జూనియర్ కళాశాలలో ఓటరు దినోత్సవం

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రాంబాబు ఓటరు దినోత్సవ విశిష్టతను వివరించారు. ప్రిన్సిపాల్ మంజుల మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందాలన్నారు.

రాజాపేట బాలికల పాఠశాలలో మాక్‌పోలింగ్

రాజాపేట: జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా రాజాపేట మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం స్కూల్ అసిస్టెంట్ సోషల్ టీచర్ పుల్ల శిరోమణి ఆధ్వర్యంలో మాక్‌పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు ప్రాధాన్యతను వివరించారు.

ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలి

మోటకొండూర్: ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ శాంతిలాల్ కోరారు. రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో శనివారం మోటకొండూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఓటరు దినోత్సవ అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ కేతిరెడ్డి రఘురాంరెడ్డి, భాగ్యశ్రీ ఉన్నారు.


అవగాహన ర్యాలీ

గుండాల: జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని గుండాల మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జలకుమారి, డిప్యూటీ తహసీల్దార్ నీలిమ, ఎంఆర్ఐ అనసూయ, జూనియర్ అసిస్టెంట్ వెంకన్న, కృష్ణ, సర్వేయర్ సుష్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది

భూదాన్‌పోచంపల్లి: ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని ఇన్‌చార్జ్ తహసీల్దార్ నాగేశ్వర్‌రావు అన్నారు. శనివారం భూదాన్‌పోచంపల్లిలో ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఆర్ఐ వెంకట్‌రెడ్డి, ఏఆర్ఐ నర్సింహారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సైదిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

హ్యాండ్లూమ్ బోర్డును పునరుద్ధరించాలని వినతి


కేంద్ర మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న రమేశ్

భూదాన్‌పోచంపల్లి: హ్యాండ్లూమ్ బోర్డును పునరుద్ధరించాలని కోరుతూ పోచంపల్లికి చెందిన జాతీయ అవార్డు గ్రహీత తడక రమేశ్ ఢిల్లీలో కేంద్ర చేనేత, జౌళిశాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్ చౌహాన్, హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కమిషనర్ డాక్టర్ ఎం. బీనాకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో కేంద్ర చేనేత, జౌళిమంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన పద్మశ్రీ, జాతీయ అవార్డు గ్రహీతలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేనేత సమస్యలపై విన్నవించారు. పోచంపల్లిలో నూలు డిపో ఏర్పాటు చేయాలని, నూలుపై సబ్సిడీని 15 శాతానికి పెంచాలని అన్నారు. పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలు డూప్లికేట్ కాకుండా చూడాలన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో కూడా చేనేత వస్త్రాలు ధరించేలా చూడాలన్నారు. గతంలో ఉన్న చేనేత హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. చేనేత కార్మికులకు ముద్ర రుణాలను రూ.కోటి వరకు పెంచాలని, చేనేత కార్మికులందరికీ కేంద్రం ఇచ్చే పెహచాన్(గుర్తింపు) కార్డులు ఇవ్వాలని కోరారు. రిపబ్లిక్ డే వేడుకలకు ప్రత్యేక ఆహ్వానితులుగా పిలిచినందుకు ప్రధాని మోదీ, కేంద్రమంత్రికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.